



చెక్క గేటు మీద చెయ్యి వెయ్యబోతూ సన్నని కంపనకి లోనయ్యారు శివరామయ్యగారు

వెన్నులో ఏదో జరజరా పాకినట్టు అనిపించింది. చాలాకాలం క్రితం మరుగుపడిన అనుభవాలేవో ఒక్కక్షణం నిలువెల్లా చుట్టుకుపోయినట్టు చిత్రమైన అనుభూతి కల్గింది.

గేటుకున్న కొక్కెం పక్కకి జరిపి, తలుపుల్ని లోపలికి నెట్టేరు చిన్న ఆవరణ అందంగా కొత్త పెళ్ళికూతుర్లా కనిపించింది చిన్న చిన్న మడుల్లో ముద్దుముద్దుగా ఊగుతున్న పూలమొక్కలు అంతకు ముందే పోసిన నీళ్ళ నుంచి గాలిలో లేచి వచ్చే మట్టివాసన !

మనోరంజకమైన పరిసరాల్ని కళ్ళువిప్పార్చుకుని చూసేరు. 'అబ్బ ఎంత బాగా పెంచిందీ? తోటపని మీద శ్రద్ధ కుదిరింది కాబోలు ! ఐదారు గజాల దూరంలో వున్న వరండా చేరి "పార్వతీ" అని పిలవడానికి బలాన్ని కూడదీసుకోవలసి వచ్చింది ఆయనకి

'ఇదేమిటీ ? పార్వతిని పేరుపెట్టి పిలవడానికి ఇంత ప్రయత్నం చేయాల్సి వస్తోంది ? పరాయి వాళ్ళ నెవర్నో పిలుస్తున్నట్టు ఇంత బిడియపడ్తున్నానేమిటీ ? ఆ ఊహ మదిలో మెదలి చిన్నగా నవ్వుకున్నారు. కాదు మరి ? పదిహేను సంవత్సరాల తర్వాత కదా ఈ రాక !

ఎదురుగా గుమ్మానికి కట్టిన గాజుగొట్టాలూ మెరుపు పూసల తెర, సాయంకాలపు చల్లగాలికి చిన్నగా కదలి రంగు రంగు కాంతుల్ని సృష్టిస్తోంది. వాతావరణంలోని ఆహ్లాదం అక్కడున్న నిశ్శబ్దాన్ని పారద్రోలి మనసుకి హాయి కల్గిస్తోంది

మనిషున్న అలికిడి వినిపించక మళ్ళీ గొంతు సవరించుకుని "పార్వతీ" అన్న కేకతో పాటు పూసల తెర తప్పించుకుని లోపలికి అడుగు వేయబోయేరు

"ఎవరూ ?"

లోపల ఎక్కడో గదిలోనుంచి వినిపించిన ఆ స్వరం అడుగు లోపలికి వేయబోతూన్న శివరామయ్యగారి చొరవని ఠక్కున ఆపింది

ఆ కంఠం పార్వతిది కాదే ?

సన్నగా తీగ మీటినట్టున్న ఆ గొంతు, పరువంలో వున్న ఓ ఆడపిల్లదని తెలుస్తూనే ఉంది.

"ఎవరండీ ?"

చదువుతున్న పుస్తకమేదో మూసి పట్టుకుని, మధ్యలో వేలు గుర్తుగా పెట్టుకుని, పదిహేనూ పదహారేళ్ళ వయస్సులో వున్న ఓ అమ్మాయి బయటికి వచ్చింది.

ఆ అపరిచిత వ్యక్తిని ఆశ్చర్యంగా చూస్తూ ఆయన చేతిలో వున్న జిప్‌బ్యాగ్ వంక చూపులు నిలిపి "ఏ ఊరునుండి వచ్చారండీ ?" అనడిగింది.

"నేను... నేను... పార్వతి లేదా ?" ఆ అమ్మాయి మీద నుంచి చూపులు గది లోపలికి సారిస్తూ ... అక్కడెక్కడో వుండే (వుంటున్న) పార్వతికి వినిపించేలా అడిగేరు. తన కంఠం వినిపిస్తే గుర్తుపట్టి పరుగెత్తుకుని రాదూ !

ఆ అమ్మాయి చిన్నగా శబ్దం లేకుండా నవ్వింది.

"అమ్మ లేదండి బయటికి వెళ్ళింది. ఇంతకీ మీరెవరూ ?"

"అమ్మా ?!!" నాడీమండలం స్తంభించి పోయినట్టయింది

"అవునండి పార్వతమ్మంటే మా అమ్మే" విచ్చుకున్న పెదవుల మధ్య తెల్లని తీరయిన పలువరుస ఆ అమ్మాయి సౌమ్యతకి మెరుగుపెడ్తున్నట్టుంది. పైగా ఆ చెప్పిన విధానంలో ఆమె తనకి తల్లి కావడం గొప్పవరం పొందినంత సంతృప్తి నిండి వుంది !

'ఓహ్ ! ఇదేమిటీ ? పార్వతికి 'మా అమ్మ' అంటుందేమిటీ ? ఇదెలా సాధ్యం ? అహం కాదు. కాదు...అలా జరగడానికి వీల్లేదు శివరామయ్యగారు నిల్చోలేకపోతున్నారు ఠక్రపస గణ ఒంగిపోతున్నట్టు నేలమీద కాళ్ళు నిలవటం లేదు. గొప్ప డిప్రెషన్‌కి లోనయ్యారు

"అరె! అంత డీలా పడిపోతున్నారేమిటీ ? భలేవారే ! అమ్మ తొందరగానే వచ్చేస్తుందిలెండి. అలా కుర్చీలో కూర్చోండి చాలా అప్‌సెట్ అయినట్టున్నారు. మంచినీళ్ళు తెస్తానుండండి" ఆ అమ్మాయి గిర్రున బొంగరంలా తిరిగి ఇంట్లోకెళ్ళింది

పూసలతెర కదిలింది గలగల శబ్దం అలలు అలలుగా చిరుకాంతులు పాకేయి ద్వారబంధం నుంచి లోపల తిన్నగా రెండు గుమ్మాలు కనిపిస్తూ పెరడు కనిపిస్తోంది వాలు కుర్చీలోకి జారి చేతిలో వున్న బ్యాగ్‌ని నిస్సత్తువగా నేలమీదకి జార విడిచేరు శివరామయ్యగారు

శివరామయ్యగారి తలలో వేయి సందేహాలు! గుటకేసుకోలేనంత సంకట పరిస్థితిలో కళ్ళు మూసుకునారు

"ఇదిగో-మంచినీళ్ళు తీసుకోండి!"

కళ్ళు తెరచి ఆ అమ్మాయివైపు చూసేరు. పదహారేళ్ళ పార్వతి నవ్వుతున్నట్టనిపించింది. చటుక్కున వంగి గ్లాసు అందుకున్నారు

"బాగా అలసినట్టు కనిపిస్తున్నారు దూరప్రయాణంచేసి వచ్చారులా వుంది. కొంచంసేపు విశ్రాంతి తీసుకోండి. ఈలోగా అమ్మ వస్తూనే వుంటుంది" అంది ఆ అమ్మాయి

సమ్మెటపోటులా తగిలింది 'అమ్మ' అన్న

**చిట్టి చేసిన పనికి ఏ తల్లితండ్రులైనా సంతోషంగా బతకగలరా? చదువు అంటకపోతే పోనీయ్! పెళ్ళిచేసి పంపితే తమ బాధ్యత తీరుతుందనుకున్నా....కానీ అదింత తెలివితక్కువ పని చేస్తుందని అనుకోలేదు.**

పదం! గబగబా నీళ్ళన్నీ తాగేసి గ్లాసు క్రింద పెట్టేరు శివరామయ్యగారు

ఆయన అంత ఆత్రంగా తాగడం చూసి, "ఇంకొంచెం కావాలాండీ?" అని అడిగింది.

"అక్కర్లేదు. పార్వతి ఎక్కడికి వెళ్ళింది అసలు?" అసహనంగా అడిగేరు.

ఓ క్షణం ఆయనవంక సూటిగా చూసింది. —ఏమిటీయన వాలకం? పార్వతి పార్వతి అంటూ ఏకవచన ప్రయోగం చేస్తున్నాడు? తను పుట్టి బుద్ధెరిగేక ఈ పెద్దమనిషిని ఎన్నడూ చూడలేదు. కనీసం అమ్మయినా ఈలాంటి మనిషి గురించి చెప్పిన గుర్తుకూడా లేదు మాటిమాటికి అమ్మని అంత చనువుగా, సంబోధించడంమాత్రం భరించలేను—అనుకుని, గోడ వారగా వున్న స్టూలు లాక్కుని ఆయనకి దగ్గరగా కూర్చుంది

"చెప్పండి ఇప్పుడు. మీ పేరు, ఊరు, ఏ పని మీద వచ్చారో, మా అమ్మగారు మీకెలా తెలుసో?' లాయర్‌లా కూపీ తీసింది.

శివరామయ్యగారికి లోపల అగ్నిపర్వతం బద్దలవడానికి సిద్ధంగా వుంది. పార్వతి ఎంత తొందరగా వస్తుందా, హృదయంలో మసలుతున్న ఈ లావాని ఎప్పుడు వెళ్ళగ్రక్కుదామా అని ఉడికిపోతున్నారు ఆ అమ్మాయి ప్రశ్నలు వింటే మరీ మంటగా వుంది. తనెవరో చెప్పాలా? ఈ క్షణంలో పార్వతి ఇక్కడ వుంటే తగిన జవాబు చెప్పేది.

"చూడమ్మా! నా గురించి అంతా పార్వ... అదే మీ అమ్మ చెబుతుందిలేకానీ—మీరు ఈ ఊళ్ళో ఎన్నాళ్ళనుంచి వుంటున్నారు?"

"మంచి ప్రశ్నే! నేను పుట్టినప్పట్నుంచీ ఈ ఊళ్ళోనే వున్నాం. అసలు మేము ఈ వూరు దాటి ఎక్కడికీ పోలేదు నేను ఇంకా మా ఫ్రెండ్స్‌తో కలిసి ఎస్కర్షన్‌లకి వెళ్ళేనుగానీ మా అమ్మగారైతే ఈ వూరుతప్ప మరో చోటుకి వెళ్ళలేదు. వెళ్ళదుకూడా!"

"అయితే బంధువుల ఇళ్ళకికూడా వెళ్ళలేదా?"

"లేదు. మా అమ్మకి ఇష్టంలేదు. అసలు అమ్మకి ఈ వూరన్నా, ఈ యిల్లన్నా చాలా అభిమానం. అంతేకాదండోయ్! మా అమ్మంటే ఈ పేటలో వాళ్ళకి ప్రాణమండీ! ఒక్కరోజు చూడకపోతే వుండలేరు. ఆవిణ్ణి ఎవరూ వదిలిపెట్టరు. అందరి మంచిచెడ్డలు ఆవిడ చూడాల్సిందే! ఏ అవసరానికో ఎవరో పిలుస్తారు ఇక అంతే! వాళ్ళ బాగోగులన్నీ చూసిగాని ఇంటికి రాదు ఇవేళ మా వీధిలో చివరింటి తులసెమ్మగారికి జ్వరం వచ్చింది. ఆసుపత్రిలో చేర్చారు పార్వతమ్మగారూ, మీరు తోడు రావాలన్నారు అంతే! వెంటనే వెళ్ళింది. అక్కడ అన్ని ఏర్పాట్లు చూసి



వస్తానంది. ఈ సేవా కార్యక్రమాల్లో మా అమ్మ ఆరోగ్యం కూడా చూసుకోదు నేను ఎన్నోసార్లు చెప్పేను. నవ్వుతుంది! తనకేం ఫర్వాలేదంటుంది! కానీ తనని మాలిన ధర్మం నాకు నచ్చదండీ! రేపు అమ్మకేమైనా తేడా చేస్తే... వీళ్ళంతా చూస్తారని నమ్మకం ఏమిటి? బంధువులైన వాళ్ళే అవసరమైనప్పుడు వచ్చి అప్యాయతలు ఒలకపోస్తారు. వాళ్ళ అక్కర్లు తీరిపోగానే ముఖం

చాటుచేస్తారు మాకు చాలామంది చుట్టాలున్నారట! కానీ స్వార్థపరులు! డబ్బు ఆశ కొందరికీ, చాకిరీ అవసరం మరికొందరిదీ! అంతకు తప్పించి ప్రేమాభిమానాలతో నిండైన మనస్సుతో ఏ చుట్టమూ రాలేదు ఈ మధ్య అసలు ఎవరూ రావటమే లేదు నాకెంతో హాయిగా వుంది. మీరే చెప్పండి. నా ఉద్దేశ్యం తప్పా?"

తడబడినట్లయి "ఆ...ఆ...అబ్బే! తప్పేం లేదు అదిసరే...మరి మీ నా...న్న?" నంగి నంగిగా అడిగేరు శివరామయ్యగారు

ఇందువులంటే...ఆ అమ్మాయి ఎవర్ని గురించి చెప్తోందో? తన అదుర్దా తీరేదెట్లాగా? సమస్య పరిష్కారం కాకపోతే తన తల పగిలిపోయేటట్టు వుంది. ఈ ప్రశ్నతో చిక్కుముడి కొంతైనా విడిపోవాలనుకుని ఆ ప్రశ్న వేసేరు శివరామయ్య గారు.

"హూ!? నాన్న!? ఆ పేరు తలచుకుందుకు కూడా నాకిష్టంలేదు. ఎలా వుంటుందీ? నేను పుట్టేక 'నాన్న' అనేవాణ్ణి నాకళ్ళతో చూడలేదు. విదేశాలకి ఎంతమంది వెళ్ళటంలేదూ? కానీ కట్టుకున్న భార్యని కన్నకూతుర్ని మరిచి అక్కడే సెటిల్ అయిపోయిన ఆ మనిషిని 'నాన్న' అని చెప్పుకోడం మహానేరం! అంతకన్నా పాపం మరోటి లేదనిపిస్తుంది నాకు! అందుకే అయన్ని ఎప్పుడో మేము మరిచిపోయాం!– ఇంత చల్లని సాయంకాలంపూట– ఈ అందమైన మొక్కల ఎదురుగా ఈ పనికిమాలిన ప్రస్తావన ఎందుకు లెండి!!" ఆ మాటలంటున్న ఆ అమ్మాయి ముఖం చూస్తుంటే– శివరామయ్యగార్కి భయంతో గుండెపట్టినట్టయింది ఎదురుగా ఆ తండ్రి కన బడితే– మీదపడి గొంతుపట్టుకుంటుందేమో? అని పించింది.

"లలితా" అన్న పిలుపు గేటువద్దర వినిపించక పోతే– ఆ అమ్మాయి ముఖంలో మార్పువచ్చేది కాదు.

"ఆఁ వస్తున్నా" అంటూ దిగ్గునలేచి గేటు దగ్గరకి వెళ్ళింది–

"ఎవరో వచ్చినట్టున్నారే?" గేటు అవతల నుంచే ఆ స్నేహితురాలు ప్రశ్నించటం...

"ఆ! ఎవరో అమ్మకోసం" అని చెప్తూ–

"రావే కాస్సేపు మాట్లాడుకుందాం!" అని గేటు కొక్కెం తీయబోడం––

"అబ్బా ఇప్పుడురాను– ఇంకా సర్దుకోవా ల్సిన పనుంది నువ్వు అన్నీ సర్దేసుకున్నావా? రాత్రి ఏడు గంటలకి అందరం మేడమ్ ఇంట్లో వుండాలి! ఆవిడ మాటంటే మాటే– నిముషం కూడా తేడా రానివ్వదు!" అంటూ వాళ్ళ మేడమ్ని గురించి చెప్పడం–

"ఆ! ఆ పంక్చుయాలిటీ అంతా మనదగ్గరే! తన విషయంలో మాత్రం... ఓ గంట అటు ఇటు అంతే!" అని లలిత అనడం... అలా సాగిపోతోంది వాళ్ళ సంభాషణ. గేటుకి అవతల ఆ స్నేహితురాలూ, గేటుకి లోపల లలిత ఏవో కాలేజీ విషయాలు చర్చించేసుకుంటున్నారు. అత్యవసర సమావేశంలా అలా సాగుతోంది, వాళ్ళ ధోరణి...

శివరామయ్యగార్కి టెంక్షన్ నిముష నిముషానికీ పెరిగిపోతోంది! చిక్కుముడి విడిపోతుందనుకుంటే– పీటముడిలా బిగుసుకుపోతోంది! ఈ లలిత పార్వతికి కూతుర్నంటుందేమిటి? కళ్ళజోడులో నుంచి నిశితంగా గేటుదగ్గర నిల్చున లలితమీదే చూపులు నిగిడ్చి చూసేరు– ముగ్ధత్వం విరిసినట్టున్న ఆ ముఖంలో పార్వతి పోలికలు ఎక్కడైనా కనిపిస్తాయేమో అని! అలా కనిపించకూడదనే దురాశ మరోవైపు...?!

రుమనఛాయలో సోగకళ్ళలో కొనతేరినగడ్డంలో ఆ ఉంగరాల జుట్టులో... ఉహూ! ఎక్కడా పార్వతి పోలికలులేవు... ఆ చలాకీతనం– ఈ వయస్సుకే నిండైన వ్యక్తిత్వం అబ్బే! అందులో కూడా పార్వతి ఉనికి కనిపించటంలేదు! పార్వతి పట్టి భోళా?! పదహారేళ్ళ వయస్సులో పార్వతి కూడా ఇలాగే కనిపించేదికానీ– పట్టిచూస్తే పోలిక లెక్కడాలేవు! హమ్మయ్య!! పార్వతి కూతురు ఎలా అవుతుందీ? కానీ ఒకవేళ తండ్రి... పోలికా? ఇంపాజిబుల్!! ఇదెలా వీలు?! విదేశాలకెళ్ళడం... అక్కడ సెటిల్ అవడం... నో...నో... వీల్లేదు... వీల్లేదు...

శివరామయ్యగారు కుర్చీలో కూర్చోలేక– లేచి అసహనంగా పచార్లు చేస్తున్నారు. స్నేహితురాల్ని పంపి లలిత లోపలికివస్తూ– "మీరు ఎదురుచూస్తున్నకొలదీ అమ్మ ఆలస్యం చేస్తోంది. పోనీ ఈ వీధిచివర ఎడంవైపు చిన్న పార్కు వుంది. కాస్సేపు అక్కడ కూర్చుని రండి! మీరు ఒక్కరూ ఈ వరండాలో కూర్చుంటే మరీ చికాకుగా వుండొచ్చును. నేనుకొంచెం బట్టలు సర్దుకునే పనిలో లోపల వుంటాను రాత్రి ఏడుగంటలకి మా కాలేజీ పిల్లలంతా ఎక్స్‌కర్షన్‌కి వెళుతున్నాం... అదీ హడావిడి! అసలు అమ్మ తొందరగా వచ్చేస్తానని చెప్పే వెళ్ళింది కానీ... చెప్పేనుగదా... ఆవిడ పరోపకారంలోపడితే తనని తనే మర్చిపోతుందనీ..." అని నవ్వింది.

శివరామయ్యగార్కి అక్కడ కూర్చోలేక విసుగ్గా. అదుర్దాగా బుర్రనిండికందిరీగలజోరులా నానా అవస్థగా వుంది అందుకే వెంటనే వరండా



## డ్రస్

రడీమేడ్ బట్టల దుకాణంలో సేల్స్‌గర్ల్ చాలా అందంగా, ఆకర్షణీయంగా వుంది.


ఆమెతో మాట్లాడాలనిపించి షాపులోకెళ్ళాడు సతీష్.

'రండి...మీకు ఏ డ్రస్ కావాలి?" అంది సేల్స్‌గర్ల్.

"మీ అడ్రస్" తక్కువ చెప్పాడు సతీష్.

–పి. నటరాజన్ (తిరువారం)

తేలిక — మల్లిక్





## ఎలా ?

"బ్రహ్మచారికీ పెళ్ళయినవాడికీ తేడా ఎలా తెలుసుకోడం ?" అడిగింది జయ. విజయని.

"వెరీ సింపుల్, బ్రహ్మచారి చొక్కాకు గుండీలూడవు. పెళ్ళయిన వాడి చొక్కా జేబుకు చిరుగులుంటాయి" చెప్పింది విజయ.

-కె ప్రసాద్ (గుంటూరు)

దిగి గేటుతీసుకుని రోడ్డుమీదకి వచ్చారు.

పార్కులో కూర్చున్నా... ఆయనకి మన స్థిమితం చిక్కలేదు- మస్తిష్కంలో సుళ్ళుతిరుగుతున్న ఆలోచనలు జలపాతాల్లా హోరు పెడ్తున్నాయి!

పదహేను సంవత్సరాలైంది తను పార్వతిని చూసి! ఐతే మాత్రం? ఇంతటి ఆశనిపాతం ఎదుర్కోవలసి వస్తుందని తను కలలో గూడా ఊహించలేదు. ఉద్యోగాల్లో వున్న వాళ్ళకి స్థిరంగా ఒక ఊళ్ళో వుండటానికి ఎలా వీలవుతుంది? ఈ పదహేను సంవత్సరాలు ఎన్నో ఊళ్ళు తిరగాల్సి వచ్చింది ప్రతిసారి సంసారం మారుస్తూ అద్దెకొంపల్లో కుదుటపడేసరికి- మహా యాతనగా వుండేది. పిల్లల చదువులు పాడయ్యాయి. కామేశ్వరి ఆరోగ్యం దెబ్బతింది. మందులకీ మాకులకీ బోలెడంత ఖర్చు అయ్యింది. పొలాలుండబట్టి- సంసారం సవ్యంగా సాగిపోతోంది అయినా మానసిక శాంతి ఏదీ? కామేశ్వరి పరిస్థితి ఈ మధ్య మరీ దిగజారిపోయింది! పోదూ??

చిట్టి చేసిన పనికి ఏ తల్లి తండ్రులైనా సంతోషంగా బ్రతకగలరా? చదువు అంటక పోతే పోనీయ్! పెళ్ళి చేసి పంపితే తమ బాధ్యత తీరుతుందనుకున్నారు...కానీ అదింత తెలివి తక్కువ పని చేస్తుందని-అప్రతిష్టపాలు చేస్తుందని అనుకోలేదు రాత్రింపగళ్ళు తెగ ఆలోచించేక-పార్వతి గుర్తు వచ్చింది. ఈ ఆపదని పార్వతే గట్టెక్కించగలదనిపించింది, అవును! ఎన్ని అవసరాలకి పార్వతి ఆదుకోలేదూ? కామేశ్వరికి తొలికాన్పు జరిగేక ఏడాది లోపల జబ్బుచేస్తే- అమ్మ ఇంటి పనులు చేయలేక సతమతమవుతూవుంటే-రమ్మని కబురెట్టగానే పార్వతి వచ్చి ఇంటెడుపని చక్కబెట్టలేదూ? రెండో పురిట్లో మగపిల్లవాడు పుడితే ఇంటి వారసుడని సంబరంగా బారసాల చేస్తే అప్పుడు కూడా పార్వతి ఇంటిపనులన్నీ చేసి, అందర్నీ మెప్పించలేదూ? అదే-ఆనవాయితీయో గానీ కామేశ్వరికి ప్రతిసారీ జబ్బు చేయడమే! కబురెట్టగానే పార్వతి రెక్కలు కట్టుకుని వచ్చేది. నాల్గోసారి మాత్రం అవసరం లేకపోయింది.

ఆ తర్వాత-ఏదో శుభకార్యం చేస్తున్నామని పార్వతిని పిలుద్దామనుకుంటే-ఏదీ? అప్పటికే పొలాలన్నీ అమ్మేసి పార్వతి ఎక్కడికో వెళ్ళిపోయిందని తెలిసింది. ఒక మాటైనా తనతో చెప్పకుండా ఇలా చేసిందని తనెంత కోపగించుకున్నాడో?

"పోనీలేరా! దాని పొలం దాని ఇష్టం! సలహాలకి సంప్రతింపులకీ వాళ్ళన్నయ్య ఉండనే ఉన్నాడు. మనకెందుకు బాధ?" అని అమ్మ చెప్పేక తను స్థిమిత పడ్డాడు!

ఆ తర్వాత నుంచి తనకి ట్రాన్స్‌ఫర్లు-ఆఫీసు గొడవలు, అమ్మ పోవడం, ఎన్ని గొడవలు... అసలు పార్వతిని తల్చుకుందుకు తీరుబడివుందా? ఇదిగో ఇవేళ చిట్టి చేసిన ఈ వెధవపనికి పార్వతిని వెదుక్కుంటూ. నెల్లాళ్ళుగా ఈ అడ్రసు సంపాదించడానికి పడిన పాట్లు అన్నీ ఫలించాయనుకుంటే- ఈ అవాంతర మేమిటీ??

పార్కులో లైటు వెలిగేయి శివరామయ్యగారు ఉలిక్కిపడి 'అబ్బో చాలా సేపు కూర్చుండిపోయేను' అనుకుని గబగబా ఇంటివైపు నడిచేరు.

గేటు తీసుకుని వరండాలోకి రాగానే- లోపల గదిలో నుంచి "ఎవరూ?" అంటూ పార్వతమ్మ వచ్చింది.

పూసలతెర తప్పించుకుని బయటికి రాగానే "పార్వతీ!!?" అన్నారు ఆయన కంఠంలో ఉత్కంఠ, ఉద్రేకం, ఊపు... ఇవేవీ గమనించలేదు పార్వతమ్మ! ఆయన్ని చూసిన మరుక్షణంలో-


"మీరా?!" అన్న మాట ఒక్కటే ఆమె నోటివెంట వచ్చింది, సర్పద్రష్టలా-నిలబడిపోయింది

"నేనే పార్వతి!" రెండు చేతులుచాచి ఆమెను చుట్టేయబోయేరు ఆయన స్పర్శ తగిలిన మరుక్షణం- షాక్ తగిలినట్టు- పక్కన దూరం జరిగింది. "బావున్నారా? ఇంట్లో అంతా కులాసాగా వున్నారా? లలిత చెప్పింది, ఎవరో వచ్చారని!- ఇంకా ఎవరో అనుకున్నాను- దాని స్నేహితులతో కలిసి ఇప్పుడే వెళ్ళింది! రండి-" చిరునవ్వుతో పొడిపొడిగా, అయినా ఆప్యాయంగా లోపలికి తీసుకెళ్ళింది పార్వతి.

బ్యాగ్ తీసుకుని ఆమెతోపాటు లోపలికెళ్ళిన శివరామయ్యగారికి- ఆశించినంత ఆనందం కలగలేదు తనను చూడగానే ఎంతో పొంగిపోతుందనుకున్న పార్వతి అంత నిర్వికారంగా వుండటం నిరాశ కల్గించింది. ఒకవేళ లలిత చెప్పిందే నిజమా? ఆ తలపు రాగానే ఆయన భరించలేకపోయేరు ఎలా అడగాలో సందిగ్ధంలో పడ్డారు. మధ్యగదిలో కూర్చోబెట్టి కుశలప్రశ్నలు వేస్తున్న పార్వతికి జవాబు ఇస్తూనే "గది అలంకరణంతా గమనించేరు గోడలనిండా చక్కని దృశ్యాలు! మనస్సుకి అద్దం పట్టినట్టు ఎంతో బాగున్నాయి. ఇదంతా ఆ లలిత కృషే కాబోలు! అనుకున్నారు. అరగంట తర్వాత "లేవండి స్నానంచేసి భోజనం చేయండి" అంది పార్వతమ్మ

మంత్రించినట్టు-ఆమె చెప్పిందల్లా చేసేరు శివరామయ్యగారు-లలితని గురించే అడగాలన్న ప్రశ్నని వాయిదా వేసుకుంటు-ఇన్నేళ్ళ తర్వాత-

క్రమశిక్షణ — నెయిల్



ఇంతటి ఏకాంతంలో తనూ, పార్వతీ, కలుసు కున్నందుకు తగిన సంబరంగావున్న సమయంలో అనవసర ప్రసంగంలా-ఆ లలిత ప్రస్తావన ఎందుకని-ఆ సమయంలో ఆ అమ్మాయి లేక పోవడం కూడా శుభ సూచకంగానే భావించేరు

పార్వతిమ్మ వడ్డిస్తుంటే-తృప్తిగా తిన్నారు

ఆమె పనంతా ముగించుకుని వచ్చాక-"కూర్చో పార్వతీ! నీతో ఓ ముఖ్యమైన విషయం మాట్లాడాలి-మన చిట్టి ఏం చేసిందో తెలుసా? కాలు జారింది! దానికిప్పుడు మూడో నెల! నల్గుర్కి తెలిస్తే ఎంత రభస!? ఇంక దానికి పెళ్ళెలాఅవుతుంది? ఈ అమాయిత్వంనుంచి నువ్వే కాపాడాలి పార్వతీ! దాన్ని తీసుకువచ్చి ఇక్కడ దించుతాను ఏదో చేయించి-కొన్నాళ్ళ తర్వాత పంపించు. ఏ చుట్టాలింటికో వెళ్ళిందని చెప్తాం!" అసలు రహస్యం బయటపెట్టేరు-పార్వతి తప్పక ఆదుకుంటుందన్న భరోసాతో!

పార్వతమ్మ చాలా నెమ్మదిగా స్థిరంగా పల్కింది!

"క్షమించండి-అది ఇక్కడ జరగదు!"

"పార్వతీ! అలా అనకు చిట్టి భవిష్యతు.."

"కానీ-లలిత భవిష్యత్తు నాకు ముఖ్యం!"

"అసలు ఈ లలిత ఎవరు?" అని అడిగేసేరు.

"అమ్మాయి చెప్పలేదూ? లలిత నా కూతురు" చిన్నగా నవ్వింది.

"అసంభవం! నీకు...నీకు...పిల్లలు పుట్టరు!"

"కాని పుట్టింది కదా? అసంభవం అను కున్నవి ఎన్ని సంభవం కావటం లేదూ? డాక్టరు ఎన్నో సాధించేరు-"

"అయితే...-యితే...వాడెవడో విదేశాల్లో వున్నాడన్న మాట-నిజమేనా? ఛీ! శీలం లేనిదానా? నీ బుద్ధి ఇంత దిగజారిందా? అందుకే ఎవరికీ చెప్పా పెట్టకుండా పొలాలు అమ్ముకుని ఈ ఊరు చేరుకున్నావా? పైగా పెద్ద పరోప కారం చేస్తావని నీకు ఘనత కూడా నా? ఛీ! నీలాంటి దానికోసం వెతుక్కుంటు ఇంతదూరం వచ్చాను-ఇంత అపవిత్రమైన కొంపలో-తిండి కూడా తిన్నాను-వాడు విదేశాలకెళితే-ఇంతకాలం పవిత్రంగానే వున్నావా? మరొకణ్ణి కట్టలేక పోయావా? నీ బ్రతుకు మండ! అందుకేనా-నీ కూతురు మా ఇంటికి చుట్టాలు రావడం లేదంది! ఇంకెలా వస్తారు? నీ ముఖం చూడ్డమే పాపం!-నీలాంటి..."

"శివరామయ్యగారూ?! ఆపండి" మంచుకొండ బద్దలైనట్టూ-ఆడపులిలా, గర్జించింది పార్వతమ్మ! పది గంటలు దాటిన ఆ రాత్రి ఆమె స్వరం ఇంటి గోడల్లో నుంచి ప్రతి ధ్వనించి, బయటికి కూడా పాకిపోయింది! ఆమె కళ్ళు చింత నిప్పుల్లా వున్నాయి!

అగ్ని పర్వతంలా ఉడికిపోతున్న శివరామయ్య గారు సముద్రగర్భంలో మునిగిపోయిన-ఓడలా అణిగిపోయేరు!-

"అవును. నేను శీలం లేనిదాన్నే! అపవిత్రు రాలినే! కానీ నన్ను వేలెత్తి చూపే అధికారం మీకు లేదు అది ఏనాడో మీరు పోగొట్టుకున్నారు! మీ కిష్టమైతే-ఇక్కడ వుండండి స్నేహభావంతో! లేదా వెళ్ళిపోవచ్చును! కానీ నోటికి వచ్చినదంతా వాగే హక్కులేదు! ఇది నా ఇల్లు! మీరు ఈ ఇంటికి వచ్చిన అతిథి!! ఈ రాత్రి మీరు వెళ్ళ డానికి ఏ బస్సులు లేవు! వరండాలో మంచం వేస్తున్నాను. పడుక్కుని పొద్దున్నే వెళ్ళండి!" ఆ తర్వాత పారత్వమ్మ మరొక్కమాట కూడా మాట్లాడలేదు-శివరామయ్యగారు విధిలేనట్టు వరండాలో పడుకున్నారు

ఆ రాత్రి-పార్వతమ్మ తనగదిలో పడుకుంది. కానీ నిద్రపోలేదు! ఆ కళ్ళు అలా తెరుచుకునే వున్నాయి!-మనసు తెరమీద బొమ్మలు కదులు తున్నాయి!!-

పదహారేళ్ళ పార్వతి-పెళ్ళై అత్తారింటికి వెళ్ళింది. ఎన్నెన్ని మురిపాలు! ముచ్చట్లు! ఆమె అందంమీద అతనికెంత మక్కువ?! నిముషాల్లా గడిచేయి రోజులు! ఏడాది తర్వాత-ఇంట్లో మెల్లగా మొదలైంది-కోడలు ఇంకా నెల తప్పలేదన్న సణుగుడు! మరో ఏటికి-అదొక పెద్ద చింత అయింది ఇంట్లో అత్తకి!-పార్వతికి వేదనగానే వుంది! రోజులు గడుస్తున్న కొలది ఇంట్లోనే కాదు-ఇరుగు పొరుగు ఆరాలు ఎక్కు వయ్యాయి! మొక్కని దేవుడు-చేయని పూజ లేదు! అయినా ఫలించలేదు! డాక్టర్లకి చూపించేరు-ఏ మూలో వెలుగుతున్న పార్వతి ఆశ అణిగి పోయింది!! ఆమెకి పిల్లలు పుట్టే అవకాశం లేదన్నారు అంతే! ఆరేళ్ళ సంసారసారం చప్పబడి పోయింది. చూడు పార్వతీ! నీకు ఏలోటు రానీయను. నీకుపొలం రాసాను. ఎటొచ్చీ పేరుకు మాత్రం డైవోర్సు తీసుకుంటాం! అంతే! మరి మళ్లీ పిల్లనిచ్చేవాళ్ళు అలా కోరడం సహజం కదా? చూస్తూ చూస్తూ వంశం నిర్వీర్యమైపోతే ఎలా భరించగలం? అందుకనీ దీనిమీద సంతకం పెట్టు. అన్నాడు అతను.




## తెలుగు ప్రకటన

ఓ రేడియో ప్రకటన.

"ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం. తెలుగు భాష గొప్పతనం గురించి నిన్న ముఖ్యమంత్రి చేసిన ఇంగ్లీ ప్రసంగానికి హిందీ అనువాదాన్ని మా నిలయంలో కళాకారుడు తమిళంలో చది వగా వింటారు"

-యు. ఎస్. ఎస్. ప్రసాద్ విశాఖపట్నం

లాభం -వాసు





## పొదుపు

"తెలుగువాడు పొదుపు దేంట్లో చేస్తాడు?" అడిగాడు హరి, గిరిని

"ఒకే పత్రికను పదిమంది చదవడంలో..." చెప్పాడు గిరి.

-కె. సుజాత (భువనగిరి)

పెట్టక చేసేదేముందీ? కానీ తన గుండెల్లో పొంగే బాధ ఎవరికి చెప్పుకోగలదు? తను గొడ్రాలని సంసారం నుంచి దూరం చేసి పంపించేరు పల్లెటూళ్లో పొలాలు చూసుకుంటు-ఒంటరిగా శాప గ్రస్తురాలుగా బ్రతకాల్సి వచ్చింది. ఎప్పుడైనా ఇంటిచాకిరీలకి తనని పిలుచుకు వెళ్ళేవారు! నిజానికి తనకి ఆ ఇంటితో ఏ సంబంధం లేకపోయినా కేవలం అభిమానంతో ఆపేక్షతో వెళ్ళి వచ్చేది

నిర్లిప్తంగా సాగుతున్న అలాంటి జీవితంలో అనుకోకుండ ఓ మలుపు తిరగాల్సి వచ్చింది - పల్లెటూరిలో అతి పేదరికంలో గుట్టుగా బ్రతుకుతున్న ఓ కుటుంబంలో పెళ్ళికావల్సిన అన్నపూర్ణని మభ్యపెట్టి వల్లో వేసుకున్నాడొక యువకుడు నిజం తెల్సేక ఆ అమాయకురాలు సంఘానికి భయపడి ఆత్మహత్య చేసుకోబోతుంటే తను అడ్డుకుంది. నీ బిడ్డని నేను పెంచుతానని మాటిచ్చి నెలతిరక్కుండా పొలాలు అమ్మేసి ఈ ఊరు చేరింది. అన్నపూర్ణని స్వంత చెల్లిలా చూసుకుంది, ఆసుపత్రిలో ఆడపిల్లని కని అన్నపూర్ణ కన్నుమూసింది ఆ పసిగుడ్డును తన పొత్తిళ్ళలోకి తీసుకుని తల్లి అయి పెంచింది! ఆ ఇల్లు మారింది. పేటమారింది. ఎన్నో ఇబ్బందులు పడి ఆఖరికి ఈ ఇల్లుకొంది. బంధువులతో నిష్ఠూరాలు పడింది నిందలు పడింది

లలితకి బుద్ధితెలిసేసరికి ఇక చుట్టాలందరితో తెగతెంపులు చేసుకుంది. తన చుట్టు ఓ కథ కల్పించుకుని ఈ సమాజపు కోరలనుంచీ-తననీ లలితనీ రక్షించుకుంది. ఈ పదహారేళ్ళ నుంచి తను పడిన శ్రమకీ-కష్టానికీ, పూర్ణకుంభంలాంటి లలిత తయారైంది! ఒకవేళ అన్నపూర్ణ బ్రతికున్నా-ఇంతకంటే మిన్నగా పెంచగలదా? తన లలితకి కన్నతల్లి కాదని తెలిస్తే లలిత భరించగల్గినా తను ఆ నిజాన్ని ఒప్పుకోదల్చుకోలేదు

ఆడదానికి పిల్లలు పుట్టకపోతే మగవాడు మరో పెళ్ళి చేసుకుంటాడు ఒకవేళ మగవాడు సంతానానికి అనర్హుడైతే ఆడది ఏంచేయాలి?

ఏం చేయకుండానే శీలంలేనిదనీ, నీతి మాలినదనీ దుర్భాషలాడే ఈ భర్త ఒకప్పుడు తనని వదలేసి మళ్ళీ ఇన్నాళ్ళకి తన కూతురు కాలు జారిందని రక్షణ కావాలని వచ్చాడు.

హూ! ఎంత స్వార్థం?

కూతురి తప్పు చెరిపేసి-ఒప్పుగా చేయాలి.

కానీ-విడాకులిచ్చిన భార్య అయినా-ఆ తప్పు చేసిందంటె సహించలేడు! మగవాడు కనుక కామేశ్వరితో కాపురం చేస్తుంటే నేను ఎలా సహించాలి? కాని సహించేను! ఆ అధ్యాయం ముగిసింది.

ఇప్పుడు ఎన్ని నిందలు భరించినా లలిత భవిష్యత్తు నాకు ముఖ్యం. అనుకున్న పార్వతి కళ్ళు మెల్లగా నిదలోకి జారేయి

తెల్లవారి బ్యాగ్ తీసుకుని వెళ్ళిపోతున్న శివరామయ్యగార్ని గుమ్మంలో నుంచుని నిర్వేదంగా నిశ్శబ్దంగా చూసుండిపోయింది పార్వతి! మనసులో అనుకుంది-

లలిత వచ్చాక చెప్పాలి-చిన్నప్పటి స్నేహితుడు చూసిపోదామని వచ్చిన అతిథి!!-అని...

*


# రు. 6,000ల విలువగల బహుమతులు గెలువండి

## ఎంట్రీ ఫీజు లేదు

మాకు మొదట చేరిన పది ఎంట్రీలకు వాచి ఉచితంగా ఇవ్వబడును.

### బహుమతులు : టెలివిజన్ లేక టేప్‌రికార్డర్

కన్సొలేషన్ బహుమతులు : జినివా టు-ఇన్-వన్

ఇందులో పాల్గొన్నవారికి రు 310/-ల విలువగల మోడల్ ట్రాన్సిస్టర్ రు 170/-లకే ఇవ్వబడును.

ఇది వ్యాపారాభివృద్ధి పథకం. మీరేమి చేయాలి?

నమూనాలో చూపిన ప్రకారం పోస్టుకార్డు లేక సాదా కాగితంపై 16 ఖాళీ చదరపు గళ్ళు తయారు చేయండి. నిలువుగా, అడ్డంగా, క్రాస్‌గా కూడినా 46 మొత్తం వచ్చేటట్లు చేయండి. 4 నుండి 19 అంకెలు మాత్రమే ఉపయోగించాలి. ఒక అంకె ఒకసారి మాత్రమే వాడాలి. 20 రోజుల లోపల ఎంట్రీ చేరాలి. మీ అడ్రసు ఇంగ్లీషు లేక హిందీలో మాత్రమే రాస్తూ మీ ఎంట్రీని పోస్టుకార్డుపై రాసి పంపవచ్చును.

ప్రత్యేక మొత్తం 88

| | | | |
|---|---|---|---|
| 2 | 17 | 14 | 5 |
| 12 | 7 | 8 | 11 |
| 9 | 10 | 13 | 6 |
| 15 | 4 | 3 | 16 |

**OLYMPIC TRADERS (WAB)**

**Post Box No. 9425 DELHI-110051**